# ఏం పాపం చేశారని.. రైతులకు బేడీలు

**ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చే మార్పు**

## సీఎంకు బుద్ధి చెప్పాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

బడంగ్‌పేట, డిసెంబర్17 : లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచిమార్గంలో నడవడానికి బుద్ధి ప్రసాదించాలని మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పిలుపు మేరకు మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా లగచర్ల రైతులపై జరిగిన దాడిని నిరసిస్తూఆందోళనలు చేపట్టారు. మహేశ్వరం మండలాధ్యక్షుడు రాజు నాయక్, బడంగ్‌పేటలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మీర్‌పేటలో బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, తుక్కుగూడలో లక్ష్మయ్య, జల్‌పల్లిలో షర్ఫుదీన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. దుక్కులు దున్నే రైతు చేతులకు బేడీలు ఎందుకు వేశారో చెప్పాలని వారు పట్టుబట్టారు. భూములు ఇవ్వమంటే దాడులు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. సీఎం నిరంకుశ పాలనతో అదోగతి పాలు చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్, యాతం పవన్ కుమార్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, దీప్‌లాల్ చౌహన్, రాజేందర్ రెడ్డి, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, సిద్దాల బీరప్ప, అంజయ్య, బాల్ రాజ్, యంజాల అర్జున్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.


మహేశ్వరంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న రాజు నాయక్, చంద్రయ్య


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంచిబుద్ధి ప్రసాదించాలని బడంగ్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న రామిడి రాంరెడ్డి, అర్జున్, పవన్

### మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని విడుదల చేయాలి

కందుకూరు, డిసెంబర్ 17 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు లగచర్ల రైతులను విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. లగచర్ల రైతుల విషయంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహా రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్‌గౌడ్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి,గుయ్యాని సామయ్య, బర్కం వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, పర్వతాల్ యాదవ్, శ్రీశైలం, మాజీ సర్పంచ్‌లు గణేశ్, బ్రహ్మణపల్లి జ్యోతి చంద్రశేఖర్ గుప్తా , జంగయ్య, రాయిచెట్టు యాదయ్య, శ్రీకాంత్, భరత్, బాలునాయక్, లక్ష్మణాచారి, వంశీ, రాజు పాల్గొన్నారు.


ఆర్కేపురం : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న లోకసాని కొండల్‌రెడ్డి

### లగచర్ల రైతుల విషయంలో రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్నారు

ఆర్కేపురం, డిసెంబర్ 17 : తమ భూమిని గుంజుకుంటే బతకడం కష్టమవుతుందని.. అన్న పాపానికి అరెస్ట్ చేసిన లగచర్ల రైతులను విడుదల చేయాలని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచనలతో మంగళవారం పెండ్యాల నగేశ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందన్నారు. తమ భూమిని లాక్కో వద్దని 10 నెలలుగా విజ్ఞప్తి చేసినా పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్దగోని వెంకటేశ్ గౌడ్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కొండ్ర శ్రీనివాస్, బండారి మల్లేశ్ ముదిరాజ్, శ్యాం గుప్తా, రమేశ్ కురుమ, మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

### సరూర్‌నగర్ డివిజన్‌లో..

లగచర్ల రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి అన్నారు. కొండల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దర్పల్లి అశోక్ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుశీలరెడ్డి, గోపాల్, గౌని శ్రీనివాస్‌గౌడ్, రాజేశ్ గౌడ్, ప్రత్యూష్, మహేందర్, రాగం సునీల్, కడారి యాదయ్య, సాలమ్మ, బాల్‌రాజ్, సాజీద్, రాజశేఖర్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న పెండ్యాల నగేశ్, బీఆర్ఎస్ నాయకులు


సర్కార్ దమనకాండను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన షర్ఫుదీన్, అర్జున్

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి


మిధానిలో స్వచ్ఛత పక్వాడా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) ఎ. రామకృష్ణారావు రావు, అధికారులు

సైదాబాద్, డిసెంబర్ 17 : ఉద్యోగులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మిధాని జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) ఎ. రామకృష్ణారావు సూచించారు. కంచన్‌బాగ్‌లోని మిశ్రా ధాతు నిగమ్ లిమిటెడ్‌లో పక్షం రోజులు జరిగిన స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాలు విజయవంతమైనాయని తెలిపారు. ఉద్యోగుల నివాస సముదాయంలో పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం,సంరక్షణ, గ్రీనరీ, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. 'దైనందిన జీవితంలో పరిశుభ్రత ప్రాముఖ్యత' పై ఉపన్యాసాలను నిర్వహించారు. బ్రహ్మ ప్రకాశ్ డీఏవీ పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం (హెచ్‌ఆర్) వి. హరికృష్ణ, డీఎం. శేషగిరిరావు, సీనియర్ మేనేజర్ ఏఆర్ రష్మి, హిందీ సెల్, కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ డాక్టర్ బి. బాలాజీ, సాయిబాబు, బీవీడీపీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, టీచర్లు సోనాలీ ఘోష్, నీనా సహా, మీనాక్షి శర్మ పాల్గొన్నారు.

## శబ్దకాలుష్యం లేకుండా చూడాలి


కొత్తపేట చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బుల్లెట్లకు అదనంగా అమర్చిన సైలెన్సర్లను తొలగించిన దృశ్యం

మన్సూరాబాద్, డిసెంబర్ 17 : స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న బైకుల సైలెన్సర్లను పోలీసులు మార్చారు. మంగళవారం కొత్తపేట చౌరస్తా వద్ద తనిఖీలు చేపట్టి రెండు బుల్లెట్లను పరిశీలించారు. ఇద్దరు వాహనదారులు సౌండ్ ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకోవడంతో వాటిని తొలగించారు. తొలగించిన సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానా విధించారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. శబ్ద కాలుష్యానికి కారణమైన వాహనదారులపై కేసు నమోదు చేయడంతో పాటు జరిమానలు విధిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎస్సై రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. మంగళవారం ఉదయం కొత్తపేట యువ చైతన్య యువజన సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మెల్సీ నిధులతో వేయించిన నూతన బోర్‌ను మోటర్ వేసి ఎమ్మెల్సీ బొగ్గారపు ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ వైశ్య సంఘం అధ్యక్షుడు ఎ.ఆర్. గుప్త, నాయకులు ఎం. సత్యనారాయణ, కొమ్ము బాబు, యువ చైతన్య యువజన సంఘం ప్రతినిధులు సామలేటి రమేశ్, మోరు సురేశ్, ఎ. శ్రీనివాస్, కంఠం బాబు, కంఠం మహేందర్, మోరు రాంబాబు, దినేశ్, సామలేటి సాయి, మోరు పరమేశ్ , నర్సింహ, జగన్ పాల్గొన్నారు.

- ఎల్బీనగర్

## ఆదిమవాసి ఎరుకల కో- ఆపరేటివ్ సొసైటీ కమిటీ ఎన్నిక



సైదాబాద్ : ఆదిమవాసి ఎరుకల కో- ఆపరేటివ్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికలు మంగళవారం సైదాబాద్ ఏకలవ్య నగర్‌లో ప్లేగ్రౌండ్‌లో జరిగాయి. ఎన్నికల అధికారులు కో- ఆపరేటివ్ సొసైటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అసిముద్దీన్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ గౌడ్, అజీమ్, యాదయ్య, సార్ల భిక్షపతి, పుడతా బాలయ్య, న్యాయవాది మహేశ్, కుతాడి సుదర్శన్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా బదనాపురం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా బదనాపురం రఘు, ట్రెజరర్‌గా డి. క్రాంతికుమార్, ఉపాధ్యక్షుడిగా రవీందర్, కమిటీ సభ్యులుగా యాదయ్య, మల్లేశ్, యాదయ్య, విజయ్, లక్ష్మణ్, కే. రాజు, నర్సింగ్, పోలీస్ రాజును ఎన్నుకున్నారు.




## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

కందుకూరు, డిసెంబర్ 17 : దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండల పరిషత్ మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నేదునూరులో దివ్యాంగులకు సొంతఖర్చలతో బస్‌పాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో మండల కో – ఆర్డినేటర్ ఎండీ అష్టల్‌బేగ్ పాల్గొన్నారు.

## పుణెకు బయలుదేరిన నాగోల్ విద్యార్థులు



మన్సూరాబాద్, డిసెంబర్ 17: పుణెలో నిర్వహిస్తున్న ప్రో కబడ్డీ జూనియర్స్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు నాగోల్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు మంగళవారం బయలుదేరారు. హెచ్‌ఎం లక్ష్మీదేవి, ఉపాధ్యాయ బృందం, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు కందికంటి కన్నాగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ శంకర్‌నాయక్, ఎస్ఎంసీ సభ్యులు జిల్కాపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆజాద్, ఉమామహేశ్వర్ గుప్తా, ఉమాపతి పాల్గొన్నారు.



### హైదరాబాద్ ఆటోనగర్ మెకానిక్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

మన్సూరాబాద్ : హైదరాబాద్ ఆటోనగర్ మెకానిక్ అండ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఆటోనగర్‌లోని కార్యాలయంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా ఎస్‌డీ సలీమ్, వైస్‌చైర్మన్‌గా యూ. లక్ష్మణ్, గౌరవ సలహాదారుడిగా బాబన్న, అధ్యక్షుడిగా కె. కృష్ణ, కోశాధికారులుగా కె. సత్యనారాయణ, ఏ. శ్రీనివాస్, పి. దుర్గారామ్, ఆర్. శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులుగా ఎన్. రామాంజనేయులు, బి. బ్రహ్మచారి, సీహెచ్. నాగరాజు, డి. జగదీశ్, సంయుక్త కార్యదర్శులుగా జి. నర్సింగ్‌రావు, ఎం. బాలకృష్ణ, బి. నరసింహా, డి. ప్రభాకర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి. అజయ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మెకానిక్ అండ్ టెక్నీషియన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



## పెన్షనర్స్ డే వేడుకలు

ఆర్కేపురం, డిసెంబర్ 17 : ప్రభుత్వ పెన్షనర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేడీఈ వసుంధర, ఏపీపీఓ మలక్‌పేట్ నయింముద్దీన్ హాజరయ్యారు. 85 ఏండ్లు పూర్తి చేసుకున్న 33 మంది పెన్షనర్స్‌ను సన్మానించారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్‌కార్డ్స్ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మద్ది శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.సుభాకర్‌రావు, కోశాధికారి యాదగిరిగౌడ్, సభ్యులు దామోదర్, పూర్ణచందర్‌రావు, నరసింహారావు, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## 'కార్పొరేటర్ భర్త కబ్జా చేస్తున్నడు'

బడంగ్‌పేట, డిసెంబర్17 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ న్యూ గాయిత్రీ నగర్ లో ఉన్న సర్వే నం. 31,32లో ఉన్న 276 గజాల ప్లాటును కాజేయడానికి బీజేపీ కార్పొరేటర్ మద్ది సబితా భర్త రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకుడు కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి చూస్తున్నారని కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహరెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, శ్రావణ్ తెలిపారు. ఇప్పటికే సమస్యను రంగారెడ్డి కలెక్టర్‌కు, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎలాంటి పత్రాలు లేకున్నా నిర్మాణాలు చేస్తున్నారని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న ఇంటిని అధికారులు జేసీబీతో కూల్చివేస్తుండగా బీజేపీ కార్పొరేటర్ సబిత భర్త రాజశేఖర్ వచ్చి అధికారులను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



మలక్‌పేట, డిసెంబర్ 17 : క్రిస్మస్ సమీపిస్తున్న నేపథ్యంలో మూసారాంబాగ్ డివిజన్‌లోని చర్చిల పరిసరాలనను శుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. మంగళవారం వివిధ చర్చిలవద్ద కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాష్, రాంకీ ఇన్‌చార్జి కల్యాణ్, సందీప్, ప్రభు, సంతోష్, ఉమేశ్ పాల్గొన్నారు.


పట్టుబడిన గంజాయితో.. సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ టి.స్వామి, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఎస్ఐ నవీన్‌కుమార్‌లు

## గంజా అమ్ముతూ జైలుకెళ్లారు

**విడుదలై మళ్లీ విక్రయిస్తున్నారు**

**ఐదుగురు గంజాయి ముఠా సభ్యుల అరెస్ట్**

మలక్‌పేట, డిసెంబర్ 17: గంజాయి అమ్ముతూ జైలుకు వెళ్లారు. దోస్తులయ్యారు. బయటికొచ్చారు. ముఠాగా ఏర్పడ్డారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించేందుకు తిరిగి గంజాయిని విక్రయించడం మొదలుపెట్టారు. అటువంటి నిందితులను మలక్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ గ్రామానికి చెందిన ఇక్కిరి భాస్కర్ అలియాస్ ఎక్కిరి భాస్కర్ అలియాస్ బాచి(27), మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకంపల్లి గ్రామానికి చెందిన ఆల సత్యారెడ్డి(32), యాదాద్రి జిల్లా మోత్కూర్ పనకబండకు చెందిన వల్లందాసు వంశీ(25), పాడిచెడు గ్రామానికి చెందిన జిట్ట కిరణ్(22), బోయిని వంశీ(28)లు పాత నేరస్థులు. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో గంజాయిని విక్రయిస్తూ పట్టుబడి జనగామ జైల్లో శిక్షను అనుభవిస్తున్నారు. వీరందరికీ జైల్లోనే దోస్తీ ఏర్పడింది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఓ ముఠాగా ఏర్పడ్డారు. జైలునుంచి విడుదలై తిరిగి గంజాయి విక్రయాలు ప్రారంభించారు. ఒడిశా నుంచి గంజాయిని తెప్పించుకొని మోత్కూర్‌లో డంపుచేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి ధూల్‌పేటలో ఎక్కువ ధరకు విక్రయించాలని పథకం పన్నారు. అందులో భాగంగా సోమవారం 30 కేజీల గంజాయిని తీసుకొని నిందితులు బయలుదేరారు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం అందుకున్న మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబుల ఆదేశాల మేరకు ఎస్ఐ నవీన్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో సోమవారం సాయంత్రం 4 గంటలకు గడ్డిఅన్నారం ఎక్స్ రోడ్‌వద్ద నిందితులను, వారు ప్రయాణిస్తున్న కారు, బైకులను 15 లక్షల విలువైన 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరంతా పాతనేరస్తులని గతంలోనూ గంజాయిని విక్రయిస్తూ పట్టుబడ్డారని, జనగామ జైలులో తిరిగి ముఠాగా ఏర్పడ్డారని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ తెలిపారు. ఈ ముఠాను పట్టుకున్న ఎస్ఐ నవీన్‌కుమార్ సిబ్బందిని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్, అడిషనల్ డీసీపీ టి.స్వామి, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్‌లు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే



మలక్‌పేట, డిసెంబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే పాత మలక్‌పేట డివిజన్‌లో కొనసాగుతున్నది. సూపర్‌వైజర్ అబుజీభీల్ గఫార్ ఆధ్వర్యంలో నలుగురు సర్వేయర్లు సర్వే నిర్వహించారు. పాత మలక్‌పేట డివిజన్ నుంచి 4661 దరఖాస్తులు రాగా, దరఖాస్తుదారుల వివరాలను సేకరించారు. ఈ సర్వే పనులను డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఎంసీ సంజయ్ సింగ్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ మోహియుద్దిన్ పాల్గొన్నారు.